
హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు**:
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.
* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాల-లో "బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  - పిల్లల వయస్సు
  - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 4: మోషే, ఇశ్రాయేలీయుల చరిత్ర గురించి పరిచయము . . . . . . . . . . . . . . . 1
2. మోషే తన పని ప్రారంభించుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 2

## అధ్యాయము 1: Series 4: మోషే, ఇశ్రాయేలీయుల చరిత్ర గురించి పరిచయము

దేవుడు అబ్రాహాముకు చేసిన వాగ్దానాలు నెరవేరు సమయం వచ్చింది. అబ్రాహాము సంతానము ఐగుప్తు దేశములో అధికంగా విస్తరించింది. దేవుడు వాగ్దానము చేసిన కనాను దేశానికి ఇశ్రాయేలీయులు తిరిగి వెళ్ళవలసిన సమయం వచ్చింది. ఐగుప్తు దేశము నుండి కనాను దేశమునకు ఇశ్రాయేలీయులు చేసిన ప్రయాణం ఎంతో ఆసక్తికరమైనది.

ఇశ్రాయేలీయులను పంపించుమని మోషే ఫరోను అడగడం ద్వారా మన పాఠములు ప్రారంభమై మోషే మరణముతో పూర్తి అవుతాయి. మోషే జీవితంలోని 40 సంవత్సరములు ఇందులో చాలా విపులంగా గా వివరించబడ్డాయి. ఈ విషయాలన్నీ మోషేచేత వ్రాయబడ్డాయి.

ఐగుప్తు దేశం మీద పది తెగుళ్ళు, ఎర్ర సముద్రమును పాయలుగా చేయుట, మన్నా కురిపించుట, బండలో నుండి నీరు పంపుట వీటన్నింటిలో దేవుడు వారికి తోడుగా ఉండి నడిపించాడు అని మనము గ్రహించవచ్చు.

ఏ విధముగా జీవించాలి అనే విషయాన్ని దేవుడు పది ఆజ్ఞల ద్వారా మోషేకు వివరించాడు. కాని ఇశ్రాయేలీయులు దేవుని ఆజ్ఞలను అనేకమార్లు అతిక్రమిస్తూ, ప్రభువును విశ్వసించని వారుగా ఉన్నారు. వారి అవిధేయత వలన 40 సంవత్సరములు వారు అరణ్యములోనే తిరుగులాడ వలసి వచ్చింది. మోషే తన మరణానికి ముందు కూడా ప్రభువుకు విధేయులుగా ఉండమని ఇశ్రాయేలీయులను హెచ్చరించాడు. మోషే మంచి నాయకుడు, కానీ కాదేషు దగ్గర చూపిన అవిధేయత వలన వాగ్దాన దేశములోనికి ప్రవేశించ లేకపోయాడు.

ఈ పాఠాలన్నింటిలో దేవుని స్వభావమును, ఆయన ఆజ్ఞలు కట్టడలు గురించి మనము తెలుసుకుంటాము.

- దేవుని నమ్మకత్వం - తన జనులకు చేసిన వాగ్దానములు నెరవేర్చుట (1వ పాఠము)
- దేవుని శక్తి - తెగుళ్ళు - ఎర్ర సముద్రమును దాటించుట (2, 4 పాఠములు)
- దేవుని ప్రేమ, వాత్సల్యము - అరణ్యములో అవసరములు తీర్చుట (5, 6 పాఠములు)
- దేవుని పరిశుద్ధత - సీనాయి పర్వతం (7, 8 పాఠములు)
- దేవుని కోపము - పాపమును శిక్షించుట (9, 10 పాఠములు)
- దేవుని దయ - పస్కా పండుగ, సర్పమును పైకి ఎత్తుట (3,11 పాఠములు)

ప్రభువు యొక్క అద్భుత కార్యాలను చూచే ఆధిక్యత ఇశ్రాయేలీయులకు దొరికింది. ఇశ్రాయేలీయులు ఇవన్నీ చూచి ప్రభువును ప్రేమించడానికి బదులుగా ఎంతగానో తిరగబడటం మనము చూస్తాము. మానవ హృదయము యొక్క చెడుతనము దీనిని బట్టి గ్రహించవచ్చు.దేవుడు మన యెడల చూపిస్తున్న ప్రేమకు ప్రతిగా మనము ఎంతో విధేయులమై జీవించాలి అని పిల్లలకు నేర్పించాలి. దేవుని గురించి తెలిసి కూడా ఆయన నుండి దూరముగా వెళ్లడం ఎంతో భయంకరమైన విషయం.

# అధ్యాయము 2:   మోషే తన పని ప్రారంభించుట

నిర్గమ. 4:29-6:13; 6:28-7:25

**ఉద్దేశము**: ప్రభువునందు విశ్వాసముంచిన యెడల సత్యము మాట్లాడుటకు ఆయన మనకు ధైర్యం ఇస్తాడు అని బోధించుట.

**ముఖ్యాంశము**: ఎవరినైనా ఏదైనా అడగాలంటే మీరు భయపడతారా? స్కూల్ టైమ్ లో పర్మిషన్ కోసం టీచర్ ని అడగడానికి, వస్తువులు మార్చుకోవాలంటే షాపు యజమానిని అడగడానికి - ఇలా ఎన్నో ఉంటాయి. మీరు అడిగినది వారు ఇవ్వరు అని మనసులో అనిపిస్తుంటే ఇంకా భయం వేస్తుంది. మాట్లాడటానికి ముందు ఎంతో ఆలోచించి ధైర్యం తెచ్చుకుంటారు కదా! ఫరో దగ్గరకు వెళ్లే సమయంలో మోషేకు కూడా అలాగే అనిపించి ఉండవచ్చు. ఇశ్రాయేలీయులు ఐగుప్తు విడిచి వెళ్లడం ఫరోకు ఇష్టం లేదు అని మోషేకు తెలుసు.

**నేపధ్యము**: ఐగుప్తులో నివసించుటకు వెళ్ళిన యోసేపు కుటుంబీకులు దేవుడు వాగ్దానము చేసిన విధముగా దాదాపు 20 లక్షల జనాంగముగా అభివృద్ధి చెందిన విషయము మీకు గుర్తుంది కదా! 400 సంవత్సరముల తరువాత ఇశ్రాయేలీయులను తిరిగి వారి వాగ్దాన దేశమైన కనానుకు నడిపిస్తాను అని దేవుడు వాగ్దానం చేశాడు. ఐగుప్తు రాజు అయిన ఫరో ఇశ్రాయేలు వారిపట్ల ఎంతో ద్వేషము కలిగి ఉండేవాడు. వారితో కఠినమైన పనులు, వెట్టి చాకిరి చేయించుకుంటూ ఎంతగానో కష్టపెట్టేవాడు. శ్రమలలో వారు దేవునికి ప్రార్థించగా ఆయన వారి ప్రార్థనలు విన్నాడు. దేవుని వాగ్దానం ప్రకారం ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడిచి పెట్టవలసిన సమయం కూడా దగ్గర పడింది. కాని వారిని నడిపించడానికి ఒక నాయకుడు కావాలి. మోషే చిన్న బాలుడిగా ఉన్నప్పటి నుండి దేవుడు అతడిని కాపాడుతూ వచ్చాడు. 40 సంవత్సరముల వయస్సు వచ్చేంత వరకు రాజభవనములో ఫరో కుమార్తెకు కుమారుడిగా సౌకర్యముగా జీవించాడు. ఒకరోజు ఐగుప్తీయుని చంపి భయముతో మిద్యాను దేశమునకు పారిపోయాడు. అక్కడ 40 సంవత్సరములు అరణ్యములో నివసించాడు. ఆ సమయములో దేవుడు మండుచున్న పొదలో నుండి మోషేతో మాటలాడి ఐగుప్తులో ఫరో దగ్గరకు వెళ్ళి ఇశ్రాయేలీయులను విడిచిపెట్టు అని నీవు చెప్పాలి అని ఆజ్ఞాపించాడు.

**ఫరోను మొదటిసారి మోషే కలుసుకొనుట (నిర్గమ.4:29 - 6:13)**: ఐగుప్తునకు వెళ్లుచున్న దారిలో మోషే తన అన్న అయిన ఆహరోనును కలుసుకున్నాడు (నిర్గమ. 4:27). వారు ఐగుప్తునకు వచ్చి ముందుగా ఇశ్రాయేలీయుల పెద్దలను కలిసారు. వారి బాధను, కష్టమును చూచి వారికి సహాయము చేయుటకు, ఐగుప్తీయుల చేతినుండి తప్పించుటకు తమను దేవుడు పంపించాడు అని వారితో చెప్పారు(నిర్గమ 3:18). ఇశ్రాయేలీయులకు ఎంత మంచి వార్త! దేవుడు తమ బాధను కనిపెట్టాడు అనే మాట ఇశ్రాయేలీయులు విని తలవంచి దేవునికి నమస్కరించారు (నిర్గమ4:31). మోషే అహరోనులు ఫరోతో మాట్లాడుటకు రాజభవనము లోపలికి వెళ్ళాలి. రాకుమారునిగా తాను ఆ భవనములో నివసించిన విషయం, అక్కడ నుండి పారిపోయిన విషయం కూడా మోషేకు గుర్తుకు వచ్చి ఉండవచ్చు. కానీ దేవుడు నీ ప్రాణమును తీయ చూచినవారు చనిపోయారు గనుక ఐగుప్తుకు తిరిగి వెళ్ళమని మోషేకు ధైర్యం చెప్పాడు. అయినప్పటికి ఎంతో భయముగా మోషే అహరోనులు క్రూరుడైన ఐగుప్తు రాజు ఎదుట నిలువబడ్డారు. వారు ఫరోతో ఇశ్రాయేలీయుల దేవుడు అరణ్యములో నాకు ఉత్సవము చేయుటకు నా జనులను పోనిమ్మని ఆజ్ఞాపించుచున్నాడు అని చెప్పారు( నిర్గమ.5:1). కాని, ఫరోకు ఆ మాటలు నచ్చలేదు. తమకు వెట్టిచాకిరి చేస్తున్న వారిని పంపివేయడం ఫరోకు ఇష్టం లేదు. అప్పుడు అతడు వారితో "నేను అతని మాట విని ఇశ్రాయేలీయులను పోనిచ్చుటకు ప్రభువు ఎవడు? నేను మీ దేవుని ఎరుగను ఇశ్రాయేలలీయులను పోనీయను" అన్నాడు. ఎంత భయంకరమైన విషయం! దేవుని మాటలు వినుటకు ఫరో ఇష్టపడలేదు. వారందరూ విగ్రహారాధికులు కనుక నిజ దేవునియందు విశ్వాసముంచుటకు ఫరోకు మనస్సు లేదు. ఇశ్రాయేలీయులను పంపుమని చెప్పినందుకు ఫరో ఎంతో ఆగ్రహంతో నిండినవాడై వారిపట్ల క్రూరముగా ప్రవర్తించుటకు నిశ్చయించుకున్నాడు. ఆ దినమే ఫరో ప్రజలపై నియమించబడిన కార్యనియామకులను పిలిచి - "ఇటుకలు చేయుటకు మీరు ఇకమీదట ఈ జనులకు గడ్డి ఇయ్యకూడదు. వారు వెళ్ళి తామే గడ్డి కూర్చుకొనవలెను. అయినను వారు ఇదివరకు చేసిన ఇటుకల లెక్కనే వారిమీద మోపవలెను. దానిలో ఏమాత్రమును తక్కువ చేయవద్దు. వారు సోమరులు కనుక మేమువెళ్ళి మా దేవునికి బలి అర్పించుటకు సెలవిమ్మని మొర్ర పెట్టుచున్నారు.

వారిచేత ఎక్కువ పని చేయించవలెను, దానిలో వారు కష్టపడవలెను. అబద్ధపు మాటలను వారు లక్ష్యపెట్టకూడదు" అని వారికి ఆజ్ఞాపించాడు. వారు ఇటుకలు తయారు చేయుటకు అవసరమైన వాటిని సమకూర్చుకొనుటకు ఐగుప్తు దేశమంతా చెదిరి పోయారు. వారు ఎప్పటివలె ఇటుకలు చేయలేకపోవడం చూచి, వారిపై ఉంచబడిన అధికారులు ఇశ్రాయేలీయులను కొడుతూ కష్టపెట్ట సాగారు.

ఇశ్రాయేలీయులు అంతకుముందుకంటే ఎక్కువ కష్టాలను ఎదుర్కొనసాగారు. వారు దారిలో మోషే అహరోనులను చూచి - "ప్రభువు మిమ్మును చూచి న్యాయము తీర్చునుగాక. ఫరో ఎదుటను అతని దాసుల ఎదుటను మమ్మును అసహ్యులనుగా చేసి మమ్మ చంపుటకై వారి చేతికి ఖడ్గమిచ్చితిరి" అని చెప్పారు. వారు మోషే అహరోనులను నిందించసాగారు. ఆ పరిస్థితులలో మోషే దేవునికి ఈలాగు ప్రార్థించాడు - "ప్రభువా నీవెందుకు ఈ ప్రజలకు కీడు చేసితివి? నన్నేల పంపితివి? నేను నీ పేరట మాటలాడుటకు ఫరో యొద్దకు వచ్చినప్పటి నుండి అతడు ఈ జనులకు కీడే చేయుచున్నాడు నీవు నీ జనులను విడిపింపను లేదు" అని మొర్ర పెట్టాడు. దేవుడు మోషేను మరల ఫరో యొద్దకు వెళ్లి మాట్లాడమని ఆజ్ఞాపించాడు. కానీ ఈసారి ఫరో ఎదుట వారు సూచకక్రియలు చేయాలి అని తెలియచేశాడు.

**ఫరోను రెండవసారి కలుసుకొనుట (నిర్గమ.7: 8-13)**: ఇశ్రాయేలీయులను పోనిమ్ము అని చెప్పుటకు మోషే అహరోనులు మరల ఫరో దగ్గరకు వెళ్లారు. ఫరో వారితో ఒక మహత్కార్యము కనుపరచుమని అడిగాడు. మోషే అహరోను చేతిలోని కర్రను పట్టుకొని ఫరో యెదుట పడవేయమని చెప్పగా అహరోను అలాగే చేశాడు. వెంటనే ఆ కర్ర సర్పముగా మారింది. కదలలేని కర్రను పడవేస్తే అది పామువలె ప్రాకడం ఎంత ఆశ్చర్యం. అప్పుడు ఫరో తన విద్వాంసులను మంత్రగాండ్రను శకునగాండ్రను పిలిపించాడు. ఫరో ఆజ్ఞప్రకారం వారు కూడా మంత్రముల చేత తమ కర్రలను పడవేసి వాటిని సర్పములుగా మార్చారు. కానీ అహరోను కర్ర వారి కర్రల నన్నింటిని మింగివేసింది. తిరిగి అహరోను ఆ సర్పమును చేతిలోనికి తీసుకొనగానే అది కర్రగా మారిపోయింది. దేవుని మహాశక్తి వలన వారు ఆ అద్భుతాన్ని చేయగలిగారు. ఫరో ఇప్పుడు వారి మాటలను విన్నాడా? లేదు, ఫరో వారిని వారి మాటలను పట్టించుకొనలేదు. దేవుని పట్ల ఫరో హృదయం ఎంతో కఠినంగా మారింది.

**ఫరోను మూడవసారి కలుసుకొనుట (నిర్గమ.7:14-25)**: దేవుడు మోషే అహరోనులతో ప్రొద్దున బయలుదేరి యేటి ఒడ్డున ఫరోను కలుసుకొనుమని చెప్పాడు. ఫరోను చూచి మోషే - "అరణ్యమందు నన్ను సేవించుటకై నా ప్రజలను పోనిమ్మని ఆజ్ఞాపించుటకు గాను ఇశ్రాయేలీయుల దేవుడు నన్ను నీ యొద్దకు పంపెను నీవు ఇది వరకు వినకపోతివి" అని చెప్పాడు. అప్పుడు అహరోను కర్ర పట్టుకుని ఐగుప్తు జలములమీద, అనగా వారి నదుల మీద, నీటి గుంటలన్నింటిమీద చేయి చాపగా నీరు అంతా రక్తముగా మారిపోయింది. ఐగుప్తీయులు యేటి నీళ్లు త్రాగలేకపోయారు. ఎంత భయంకరమైన విషయం! ఇది దేవుడు ఐగుప్తీయుల మీదకు పంపిన మొదటి తెగులు. వచ్చేవారం మిగిలిన వాటిని గురించి తెలుసుకుందాము. ఇశ్రాయేలీయులను పంపించకుండా ఫరో ఎన్నో కష్టమైన పరిస్థితులను ఎదుర్కొన వలసివచ్చింది.

**సందేశము**: మోషే భయపడి నప్పటికి, అహరోనుతో కలిసి ఐగుప్తు దేశం వెళ్లి ఫరో దగ్గరకు వెళ్లాడు. దేవుడు వారితో కూడా ఉండి వారిని ఎంతో ధైర్యపరిచాడు. కానీ ఫరో ఎలా ఉన్నాడు? దేవుని మహత్కార్యములను చూచిన తరువాత కూడా దేవునియందు విశ్వాసముంచలేదు. ఎంతో కఠినంగా మొండిగా ప్రవర్తించాడు. తన విషయాలను మాత్రమే ఆలోచిస్తూ ఎంతో గర్వంగా ప్రవర్తిస్తున్నాడు. కానీ దేవుని ప్రణాళిక ఎదుట ఫరో ఆలోచనలు నశించిపోవలసిందే. ఇశ్రాయేలీయుల యెడల ఎంతో కఠినంగా ప్రవర్తించిన ఫరోను, అతని జనులను దేవుడు శిక్షించనైయున్నాడు.

**అన్వయింపు**: ఫరోయెదుట నిలువబడి మాట్లాడడం మోషేకు ఎంతో కష్టమైన విషయం. ఫరో నా మాటలు ఎట్లు వినును అని మోషే దేవుని ప్రశ్నించాడు (నిర్గమ 6:28-30). ప్రభువు నీకు తోడుగా ఉంటాను అని పదేపదే మోషేకు చెప్పి బలపరిచాడు. కొన్నిసార్లు మనము కూడా కొన్ని విషయాల గురించి మాట్లాడవలసి వస్తుంది. ఎక్కడైనా అన్యాయం జరుగుతుంటే దానిని గురించి మాట్లాడవలసిన అవసరం రావచ్చు. అలా మాట్లాడటం వలన మనకు ఎన్నో సమస్యలు రావచ్చు బెదిరింపులు రావచ్చు లేదా చాలా మంది దూరం కావచ్చు. కానీ మనము ప్రభువుకు ఇష్టమైన విధంగా నడుచుకోవాలి, ప్రభువైన యేసును గురించి ఇతరులతో పంచుకోవాలి, నిజాలను ధైర్యంగా మాట్లాడుటకు ప్రభువు సహాయాన్ని అడగాలి. ఆయన మనలను బలపరచి ధైర్యాన్ని ఇవ్వగలడు. దేవుడు మనకు తోడుగా ఉన్నాడు అనే విశ్వాసం ఉంటే ఆయనకు ఇష్టమైన రీతిలో మాట్లాడగలము, జీవించగలము .

**కంఠతవాక్యము**: ప్రభువా నా ప్రార్థన ఆలకించుము నా మొఱ్ఱ నీ యొద్దకు చేర నిమ్ము - కీర్తన 102:1


# మోషే తన పని ప్రారంభించుట

ఇశ్రాయేలీయులను విడిచిపెట్టమని దేవుడు చెప్పాడని మోషే ఫరోతో చెప్పాడు. నిర్గమ 7




# మోషే తన పని ప్రారంభించుట

**ఇశ్రాయేలీయులను విడిచిపెట్టమని దేవుడు చెప్పాడని మోషే ఫరోతో చెప్పాడు. నిర్గమ 7**



**పాముసు కత్తిరించి**
**సూచించిన చోట**
**అతికించండి**



# పదాలను వెతకండి

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| య | య | ర | భి | ఋ | ర | స | ప | ఫ | రో | భి | ఛ |
| ఘ | భి | శ | ఆ | ఆ | య | ర్పం | అ | ర | ణ్యం | ఏ | ఘ |
| ఆ | అ | హ | రో | ను | ర | ఘ | ఢ | ఘ | ఛ | ఘ | భ |
| ప | ర | ఢ | హీ | ప | త | ఘ | ఛ | ఐ | గు | ప్తు | భ |
| య | య | ఛ | బ్రూ | శ | ఢ | ఘ | ఆ | భి | ర | ర | ఋ |
| ఛ | ఛ | ఢ | ఇ | శ్రా | యే | లు | భి | ఆ | ఋ | ఛ | ప |
| త | ఇ | శ | దా | ఢ | గ | భ | ని | బం | ధ | న | ఘ |
| భ | టు | ఛ | స్యం | ఆ | డ్డి | తె | మో | షే | ఋ | య | ఋ |
| య | క | శ | ఢ | శ | త | గు | య | దా | ఘ | ఛ | భ |
| ప | ఛ | శ | భ | య | ఆ | లు | ర | సు | త | ఋ | ఛ |
| ర | ప | త | ఛ | శ | ఘ | త | ఘ | డు | భ | త | శ |
| ఋ | ఏ | ఘ | ఋ | శ | శ | ఢ | ఋ | భి | ఏ | ఋ | ఘ |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. మోషే
2. అహరోను
3. ఫరో
4. ఇశ్రాయేలు
5. ఐగుప్తు
6. అరణ్యం
7. తెగులు
8. సర్పం
9. నిబంధన
10. దాస్యం
11. హీబ్రూ
12. గడ్డి
13. దాసుడు
14. దాసుడు